## ప్రజల సేవలో పోలీస్ పోస్టర్ విడుదల చేసిన తిమ్మాపురం పోలీస్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలలో పర్యటించి తిమ్మాపురం పోలీస్ వారు 'ప్రజల సేవలో పోలీస్' అని అత్యవసర సమయాలలో సంప్రదించాల్సిన పోలీసువారి ఫోన్ నెంబర్లతో ఒక పోస్టర్ తయారుచేసి ముఖ్యమైన ప్రాంతాలలో పోస్టర్లను అతికించడం జరిగింది. ప్రజలకు పోలీసువారి సేవలు మరింత చేరువగా ఉండేందుకు ఈ విధంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తిమ్మాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీంద్రబాబు తెలియజేశారు.

## కన్నుల పండువగా రథసప్తమి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని 17 గ్రామాలలో మంగళవారం రథసప్తమి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున లేచి తలపై జిల్లేడు ఆకు, రేగి పండ్లు ఉంచుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం తులసికోట వద్ద రథం ముగ్గులు వేసి చిక్కుడుకాయలతో రథం చేసి గోపిటకలపై పాయసం వండి నివేదన చేశారు. ఇందులో భాగంగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారు శ్రీకృష్ణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై విహరించి భక్తులకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం మండలం పెద గెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బి.వెలమలకోట గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ముందుగా పెదగెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అదేవిధంగా రక్త నమొనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు రోగులకు అందజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది. ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాములో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది



ఆయన ఆరా తీశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత ఎయన్‌యంలు పరివేక్షించాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది జనాభా ఉన్నది ఎన్ని గ్రామాలు ఉన్నవి ఆయన ఆరా తీశారు. అనంతరం బి.వెలమలకోట గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది. ప్రజలకు ఏఏ సేవలు అందించుచున్నది అదేవిధంగా సచివాలయానికి సంబంధించిన దస్త్రాలు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రతిరోజు సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది విధులకు హాజరై ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన అన్నారు.

పీసా కమిటీలకు శిక్షణ వాయిదా

రంపచోడవరం ఏజెన్సీలో నూతనముగా ఎన్నిక కాబడిన పిసా గ్రామసభల ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు అవగాహన శిక్షణ కార్యక్రమం శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ శిక్షణ కార్యక్రమం ప్రస్తుతం రద్దు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహచలం మాట్లాడుతూ ఏజెన్సీలో నూతనముగా ఎన్నిక కాబడిన 120 పంచాయితీ పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన పీసా గ్రామసభల ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు మండల స్థాయిలో జరగవలసిన శిక్షణ కార్యక్రమం శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రస్తుతం రద్దు చేయడం జరిగిందని అదేవిధంగా తిరిగి ఈ శిక్షణ కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహించుచున్నది వివరాలు తెలియజేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

## క్యాన్సర్ అవగాహన ర్యాలీ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినులు ట్రినిటీ హాస్పిటల్స్ వారు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ధనిక, బీద అనే బేధం లేకుండా పట్టిపీడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ అని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా జాగ్రత్తలు తీసుకుని క్యాన్సర్‌ని నివారించవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ సెల్ఫ్ ఎక్జామినేషన్ ద్వారా ఛాతి క్యాన్సర్‌ని మొదటి దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ట్రినిటీ హాస్పిటల్స్ పిఠాపురం పాదగయ నుంచి ఉప్పాడ బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో తమ విద్యార్థినులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్సర్‌ని జయించాలంటే ఎటువంటి సిగ్గు పడకుండా హాస్పిటల్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ కిషోర్,డా॥ కౌషిక్ హరి,డా॥ మోహన్ విజయ్, డా॥ భరత్,డా.అజయ్ బాబు, డా॥ రాజు, యాక్టివిటీస్ మేనేజర్ వీరేంద్ర , కళాశాల ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, కె.నవ్య మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

### గర్భాశయ క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే పూర్తిగా నివారణ






**కాకినాడ, మేజర్ న్యూస్ :** గర్భాశయ కేన్సరును ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్సను అందించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని కాకినాడ గైనకా లజి సోసైటి ప్రెసిడెంట్ డాక్టర్ అనురాగమయి, సెక్రటరీ డా. ఎ.ఎల్. సత్యవతి పేర్కొన్నారు. కాకినాడ కొండయ్యపాలెం యు.సి.హెచ్.సి.లో కాకినాడ గైనకాలజి సోసైటీ ఆధ్వర్యంలో వరల్డ్ కేన్సర్ -డే ని పురస్కరించుకుని గర్భాశయ కేన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి కాకినాడ గైనకాలజి సోసైటి ప్రెసిడెంట్ డా. అనురాగమయి, సెక్రటరీ డా. ఎ.ఎల్.సత్యవతి ఆధ్వర్యంలో ఉచిత గర్భాసయ కేన్సర్ స్కీనింగ్ క్యాంప్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డా. అనురాగమయి, డా. ఎ.ఎల్.సత్యవతి మాట్లాడుతూ గర్భాశయ కేన్సరును ప్రాథమికస్థాయిలో గుర్తించి చికిత్సను అందించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చన్నారు. కేన్సర్-డే సందర్భంగా మహిళలకు ఉచితంగా పాపాస్మీయర్ టెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం జరిగిన స్కీనింగ్ క్యాంప్ పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కేన్సర్ స్కీనింగ్ క్యాంప్ను డి.ఎం. & హెచ్.ఒ. డా. నరసింహనాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డా. శైలజ, డా. ఉషశ్రీ, డా. వనజ, డా. కరుణ, డా. హిమబిందు, డా. పార్వతి, డా. శ్యామల, డా. రాహిత్య, యు.పి.హెచ్.సి. వైద్యురాలు డా. అర్చన, వైద్య సిబ్బంది, సృజన మల్టీ స్పెషాలటీ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిపాకలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రభుత్వ వైద్యుల నేతృత్వంలో, పిహెచ్ఎన్ ఆధ్వర్యంలో సిబ్బందితో నెల్లిపాక లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలిని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి హెచ్ సి పి హెచ్ ఎన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో క్యాన్సర్ వ్యాధి కారణంగా అత్యధికంగా మరణాలు సంభవిస్తున్నాయని ముందస్తుగానే గుర్తించినట్లయితే ఈ మరణాలను నియంత్రించవచ్చని తెలియ జేశారు. అలానే క్యాన్సర్ని ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్నాయని, ప్రజలందరూ సహకరించి ఈ పరీక్షలను చేయించుకొని తమ ఆరోగ్య సంరక్షణను కాపాడు కోవలసిందిగా ఆయన తెలియజేశారు. ఎటువంటి దాపరికానికి భయానికి లోను కాకుండా వైద్య సిబ్బందికి సహ కరించి, ఈ ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకోవాల్సిందిగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్.హెచ్.పి.ఎస్, ఏ.ఎన్.యం. ఎస్, హెచ్ఏ (యం) ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌ను కలిసిన ఏఎస్పీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ని మంగళవారం కాకినాడ ఎస్‌డిపివో (ఎఎస్‌పి) దేవరాజ్ మనిష్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## మండలంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో వాడ వాడలా రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘ సుధ సప్తమిని హిందువులు రథసప్తంగా జరుపుకుంటారు. ఈరోజు సూర్యుడు మకర రాశిలో ప్రవేశించి ఉత్తరాయణ ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు. దేశవ్యాప్తంగా సూర్య భగవానునికి విశేష పూజలు నిర్వహిస్తారు. సూర్య పూజ ఆయురా రోగ్యాలు సిరి సంపదల్ని చేకూరుస్తుందనేది భక్తులు విశ్వాసం. సూర్య కిరణాలుఒంటి మీద పడడం ఆరోగ్యకరమని ఆదిత్య హృదయం, సూర్య అష్టోత్తర శతనామావళి పట్టించడం శ్రేయస్కరమని భక్తుల నమ్మకం. ఆదిత్యుడు జన్మించినరోజు సూర్య దేవుడు రథాన్ని అధిరోహించిన రోజే రథసప్తమని యావత్ మానవాళ్లు రథసప్తమి జరుపుకుంటారు. మంగళవారం సూర్యోదయం ముందే భక్తులు నిద్ర లేచి స్నానాధి కార్యక్రమాలు ఆచరిస్తారు. జిల్లేడు, రేగు కాయలు నీటిలో వేసేస్నానం చేసి ఇంటి ముందుట తులసి చెట్టు దగ్గర ముగ్గు వేసి సూర్య భగవాన్ ని చిత్రపటం పెట్టి చిక్కుడుకాయలతో ఏడు రథాలు తయారు చేసి సూర్య భగవాన్ను వద్ద ఉంచుతారు. చిక్కుడు ఆకులో ఆవు పాలతో పిడకల పొయ్యి మీదతయారు చేసిన పాయసం నైవేద్యంగా పెట్టి సూర్య భగవానుని ఎర్రటిపూలతో పూజిస్తారు. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని అష్ట ఐశ్వర్యాలు, ఆయురా రోగ్యాలు ప్రసాదించమని వేడుకుంటారు. అనంతరంసూర్య నమస్కారాలతో పూజ ముగించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. హిందువులు కుటుంబ సభ్యులతో స్వామివారిని రథసప్తమి రోజున ఆరాధించడం ఆనవాయితీగా వస్తుంది.

## ఎక్సైజ్ లంచాల కథనంపై కదులుతున్న డొంక

**సూర్య బ్యూరో ఉమ్మడి గోదావరి జిల్లాలు :** కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం విధానంలో లాభాలొస్తాయని మద్యం వ్యాపారంలోకి దిగినవారి పరిస్థితి ఇప్పుడు గందరగోళంగా తయారైంది. లాటరీలో ఎలాగైనా మద్యం దుకాణాలు దక్కించుకోవాలని దరఖాస్తు ఫీజు రూపంలోనే లక్షలకు లక్షలు ఖర్చు చేశారు. తీరా లాటరీలో షాపు దక్కిందనే సంతోషం తీరకముందే ఎక్సైజ్ అధికారులు అక్రమ వసూళ్లు, అవినీతి అధికారుల బెదిరింపులు లైసెన్సీలను ఆందోళనకు గురిచేసాయి. కొంత వెసులుబాటుకు బెల్టులు పెట్టుకోవచ్చని, కానీ మామూళ్లు ఇవ్వకపోతే వారి మద్యం దుకాణం పక్కనే మరో దుకాణం పెట్టిస్తామని హెచ్చరికలూ సీఐలు చేసేవారట. ఇందుకోసం ఇటీవల కల్లుగీత సామాజికవర్గాలకుకేటాయించిన మద్యందుకాణాలను బూచిగా చూపిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో మూడు జిల్లాల పరిధిలో 413 షాపుల నుంచి నెలవారీ మామూళ్ల కోసం మంతనాలు మొదలెట్టారు. సూర్య ఎక్సైజ్ అధికారుల అవినీతి వెలుగులోకి తేవడంతో నెలవారీ మామూళ్ల మంతనాలు తాత్కాలికంగా ఆపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో వసూళ్ల పర్వానికి తెరలేపి సదరు ఉన్నతాధికారి కొన్ని సంవత్సరాలు సస్పెన్షన్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. ఇతని అవినీతి పర్వాలు చాలా ఉన్నాయని అంటున్నారు. ఇటువంటి అవినీతి అధికారిని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఉపేక్షించరని, అతనికి ఉద్వాసన తప్పదని జనసైనికులు బహిరంగంగా చర్చిస్తున్నారు.

ఈ అక్రమ వసూళ్ల బరితెగింపుపై దర్యాప్తు ఒకటి రెండు రోజుల్లో ఎక్సైజ్ కమీషనర్ ఏర్పాటు చేసి రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారితో విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. బార్లలో అమ్మే మద్యం షాపుల నుంచి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. భానుగుడి సమీపంలో ఉన్న బార్ వేళాపాళా లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ షాన్మోహన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏజెన్సీలో గుండెపోటు రోగులకు అందుబాటులో 'టెనిక్ట్ ప్లేజ్ ఇంజక్షన్'


– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వెల్లడి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** హృదయ సంభంద రోగులకు అత్యవసరమైన అత్యంత ఖరీదైన టెనిక్ట్ ప్లేజ్ ఇంజక్షన్ మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చింది. దీనిని హృద్రోగులు సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కోరారు. ఏజెన్సీ ఏరియా ఆసుపత్రి హృద్రోగులకు ఎమ్మెల్యే శిరీషదేవి చొరవతో ఈ ఔషధం అందుబాటులోకి వచ్చింది. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యవసర ఔషదాలు అందుబాటులో ఉండేలా తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు. గిరిజన ప్రాంతంలో పెద్ద ఆసుపత్రి అయిన రంపచోడవరంలో ఔషదాలు, మౌలిక వసతులు, వైద్యులు కొరత ఉన్న కారణంగా తాము శాసనసభలోను, జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు. ఈ క్రమంలో ఇటీవల ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర పరిశీలన బృందం కి సయితం ఇక్కడ అందుబాటులో ఉండాల్సిన అత్యవసర ఔషధాలు కొరకు తెలియజేసారు. దీంతో ఏరియా ఆసుపత్రి కి హృదయ సంభంద రోగులకు అత్యవసర మైన అత్యంత ఖరీదైన టెనిక్ట్ ప్లేజ్ ఇంజక్షన్ మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చింది. దీనిని హృద్రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కోరారు.

మన్యంలో గుండెకు రక్షణ :రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో గుండెకు అండగా రూ.50 వేలు ఖరీదైన ఇంజక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఏజెన్సీ ఏరియా ఆసుపత్రి హృద్రోగులకు ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో అత్యవసరమైన ఔషదం అందుబాటులోకి వచ్చింది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర ఔషదాలు అందుబాటులో ఉండేలా తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గానికే పెద్ద ఆసుపత్రి అయిన రంపచోడవరంలో ఔషదాలు, మౌలిక వసతులు, వైద్యులు కొరతపై ఆమె శాసనసభలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ క్రమంలో ఇటీవల ఏరియా ఆసుపత్రి కి విచ్చేసిన కేంద్ర పరిశీలన బృందానికి ఇక్కడ అందుబాటులో ఉండాల్సిన అత్యవసర ఔషధాలు కొరకు తెలియజేసారు. దీంతో ఏరియా ఆసుపత్రి కి హృదయ సంభంద రోగులకు అత్యవసర మైన అత్యంత ఖరీదైన టెనిక్ట్ ప్లేజ్ ఇంజక్షన్ మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చింది. దీనిని హృద్రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కిటకిటలాడిన కొమరాజులంక సూర్య భగవానుడి ఆలయం



రావులపాలెం, మేజర్ న్యూస్ : హిందూ సంప్రదాయాలలో సూర్యారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయితే, మాఘ మాసం శుక్ల పక్షంలో వచ్చే సప్తమి తిథిని 'రథ సప్తమి' అని పిలుస్తారు. ఇది సూర్య భగవానుడి జన్మదినం. 4వ తేదీన మంగళవారం రథ సప్తమి వచ్చింది. మండల పరిధిలోని కొమరాజు లంక గ్రామంలో సూర్య భగవానుడి ఆలయం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహణ తో కిటకిటలాడింది. రథసప్తమి సందర్భంగా కొన్ని ప్రత్యేక విధి విధానాలతో స్నానం ఆచరించడం, పూజ చేయడం, కొన్ని వస్తువులను దానం ఇవ్వడం వల్ల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. రథ సప్తమి రోజు సూర్యోదయ స్నానం, దానం ఏడు జన్మల పాపాలు, దోషాలు, దరిద్రాలను తొలగింపజేస్తుందట! అందువల్ల రథ సప్తమి రోజు ప్రత్యేకంగా స్నానం చేయాలని పండితులు తెలిపారు. ఇందుకోసం ఏడు జిల్లేడు ఆకులు, 7 రేగి పళ్లు తీసుకోవాలి. వాటిని శిరస్సుపై ఉంచి తలంటు స్నానం చేయాలని చెప్పారు. ఇక్కడ జిల్లేడు ఆకులు, రేగి పళ్లు తీసుకోవడానికి గల కారణం ఏంటంటే, అవి సూర్యుడికి ఇష్టమైనవి. ఈ విధమైన ప్రత్యేక స్నానం ఏడు రకాలైన పాపాలను తొలగిస్తుందట. ఇలా ప్రత్యేకతలతో భారీగా సూర్యనారాయణ దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే టీడీపీ యువనాయకుడు ఎమ్మెల్యే బండారు కుమారుడు సంజీవ్ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ఈయనతోపాటు కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ





ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన ఉయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ ఇద్దరి ఇళ్లు అగ్నిప్రమాదానికి దగ్ధమయ్యాయి. దాంతో ఆ కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి. ఇదే తరహాలో గన్నవరం గ్రామానికి చెందిన కారం రవి ఇల్లు కూడా అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తులు జేకే సిటి ఛైర్మెన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి ఒక్కో ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులు అందజేశారు. ప్రకృతి విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో తనకు తోచింది బాధిత కుటుంబాలకు అందిస్తున్నానని, ఎవ్వరు కూడా తీర్చలేని నష్టం వాటిల్లిందని, కాలి బుడిదైపోయిన ఇంటి నిర్మాణం సామాగ్రితో పాటు నిత్యవసర వంట సామాగ్రి బట్టలు, మంచాలు వంటివి కాలిపోవడంతో వారి బాధ వర్ణనాతీతమన్నారు. గ్రామంలో పురుషులు అందరూ మంచి అలవాటులతో కుటుంబాలను పోషించుకోవాలని, మద్యం జోలికి పోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, ఎన్.సూర్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ, కణితి మధు, శివ కనకరాజు సర్పంచ్ గౌరీ దేవి పేట, తెల్లం జంపన్న, కొమరం నాగేశ్వరరావు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల తనిఖీ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ మంగళవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా 12వ సర్కిల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. అనంతరం వెహికల్ యార్డులో తదితర ప్రాంతాల్లో కమిషనర్ భావన వాహనాలను పరిశీలించారు. వాహనాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న జరుపుకుంటున్న నేపథ్యంలో 2000 సంవత్సరం నుండి యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ (యుఐసిసి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేసారు. ఈసందర్భంగా మంగళవారం క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, దాని నివారణ, చికిత్స గురించి తెలియజేయడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. క్యాన్సర్ అనేది ఒక భయంకరమైన వ్యాధి అని, అయితే దీనిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చునని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన పెంచేందుకు అవగాహన ర్యాలీ అడ్డతీగల హాస్పిటల్‌లో జరిగింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చు అని హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రచన, ప్రసన్న దేవి, హెడ్ సిస్టర్, ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 10 నుంచి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు - ఎంఈఓ చౌదరి



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలంలో పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల 10వ తేది నుంచి ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించాలని, రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించినట్ల ఎంఈఓ-2 వి.ఆర్.కె.చౌదరి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ 10న తెలుగు, 11న హిందీ, 12న ఇంగ్లీష్, 15న లెక్కలు, 17న ఫిజికల్ సైన్స్, 18న బయోలాజికల్ సైన్స్, 19న సంస్కృతం, 20న సోషల్ పరీక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు పదవ తరగతి చదువుతున్న ప్రతీ విద్యార్థి హాజరు కావాలన్నారు.

## పవన్ కళ్యాణ్ స్పూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం



**- తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ రోజు కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ హాజరై జనసైనికులతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్పూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు , కుంచె రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జియాన్ బ్లైండ్ స్కూల్‌ను సందర్శించి చెవిటి, మూగ విద్యార్థులకు వినికిడి యంత్రాల పంపిణీ..

**- విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి 10 మందికి కళ్ళజోడు అందజేయడం జరిగింది**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాలు ప్రకారం, హైకోర్టు గౌరవ చీఫ్ జస్టిస్ వారి సూచనల మేరకు శారీరక సామర్థ్యము లోపంతో ఉన్న చెవిటి మూగ, ఇతర అంగ వైకల్యాలతో బాధపడే పిల్లలకి బోధన చేస్తున్న పాఠశాలాలను, సంస్థలను పర్యవేక్షించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఇన్నిస్పేటలోని జియాన్ బ్లైండ్ స్కూల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సందర్శించి చెవిటి మూగ విద్యార్థులకు వినికిడి పరికరాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో వారి అవసరాలను తగిన విధంగా మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు



తీర్చాలని లక్ష్యంతో గౌరవ హైకోర్టు చీఫ్ జస్టిస్ వారు ఆదేశాలు జారీ చేసి ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోగల విభిన్న ప్రతిభావంతులు ఉండే పాఠశాలలను, సంస్థలను డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సంబంధిత ఇతర జ్యుడీషియల్ అధికారులతో సందర్శించి వారికి అవసరమయ్యే సర్జరీ పరికరాలు ఇతర ఎక్విప్మెంట్ సంబంధించి నివేదికను హైకోర్టు వారికి అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకొని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలు చేయించి వారికి అవసరమైన కళ్ళజోళ్ళు వినికిడి యంత్రాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందు కంటి పరీక్షలు చేయించి 10 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందజేశామన్నారు. అదేవిధంగా నేడు చెవిటి మూగ విద్యార్థులకు వినికిడి పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఆకుల హేమంత్(4వ తరగతి ), కొత్తపల్లి అజయ్(6వ తరగతి ), సోము చంటి(ఇంటర్ ) విద్యార్థులకు జిల్లా జడ్జి గంధం సునీత చేతుల మీదుగా వినికిడి యంత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి వారికి ఆశీస్సులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీప్రకాష్‌లో వై.డి.రామారావుకు ఘన సన్మానం

**- పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆంధ్రప్రదేశ్ విభాగానికి నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన వై.డి.రామారావును పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో టిడిపి పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా సూరిబాబురాజు, శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలల డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సబ్ బ్రాంచ్ (పెద్దాపురం) ఛైర్మన్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మరియు రెడ్ క్రాస్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ అజాతశత్రువైన వైడి.రామారావు రెడ్‌క్రాస్ ద్వారా ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. టిడిపి నాయకులు రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు ముందు ముందు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తన స్వంత విధులు నిర్వహించడం కన్నా, సామాజిక విధులు నిర్వహించడానికి ముందుంటారని తెలిపారు. సన్మాన గ్రహీత వై.డి.రామారావు మాట్లాడుతూ నూతన ఛైర్మన్‌గా ఎంపిక కావడం తన బాధ్యతను మరింత పెంచిందని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి మరింత ఉత్సాహం కలుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విజయ్‌ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగర వనాల ఏర్పాటుకు చర్యలు...

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో నగర, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన నగరవనాలు ఏర్పాటుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. నగర వనం ఏర్పాటులో భాగంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న ప్రదేశాన్ని రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. భూ రికార్డులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో నగర, పట్టణ ప్రాంతాల్లో జిల్లాలో నగర వనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులకు సంబంధించి రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రభుత్వ భూములు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. ప్రాముఖ్యంగా ఎకో టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అధికారులు ఆదేశించారు. భవిష్యత్తులో స్థాపించబోయే పరిశ్రమలకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు, పిఠాపురం తహసీల్దార్ గోపాలకృష్ణ మరియు సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సభ

**- కానూరు వైనాట్ ఫంక్షన్ హాల్‌లో నిడదవోలు నియోజకవర్గ స్థాయి సమావేశం**

**- ముఖ్య అతిథులుగా మంత్రులు దుర్గేష్, నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే శేషారావు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలునియోజకవర్గ తెలుగుదేశం,జనసేన మరియు బిజేపి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికపై ప్రచార కార్యక్రమం పెరవలి మండలం కానూరు గ్రామంలో గల వైనాట్ ఫంక్షన్ హాల్ నందు ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం ఉదయం జరుగుతోందని పెరవలి మండల కూటమి నాయకులు తెలియజేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖామాత్యులు మరియు తూర్పుగోదావరి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫి శాఖామాత్యులు మరియు నిడదవోలు శాసన సభ్యులు కందుల దుర్గేశ్, నిడదవోలు మాజీ శాసన సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీఇన్చార్జ్ బూరుగుపల్లి శేషా రావు లో హాజరవుతారని వారు తెలియజేశారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు అద్వర్యంలో ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పెరాబత్తుల రాజశేఖరం ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ సమావేశం జరుగుతోంది అని వారు తెలియజేశారు.కావున ఈసమావేశానికి నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన మరియు బి.జే.పి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హాజరుకావల్సినినది గా కోరుచున్నాము అని తెలియజేశారు.

## రేషన్ వాహనం రాక ఇబ్బందులు

**- సరుకులకోసం ప్రజలు ఎదురు చూపులు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణంలో రేషన్ సరుకులు అందక పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యం డి యు ఆపరేటర్ల పై వచ్చిన పలు ఆరోపణల కారణంగా వాళ్ళ ప్రాంతాల్లో రేషన్ వాహనాలు సేవలు నిలిపి వేసినట్టు తెలుస్తోంది. దానిలో భాగంగానే పలు ప్రాంతాల్లో రేషన్ వాహనాలు రాకపోవడంతో ప్రజలకు రేషన్ సరుకులు అంతగా తీవ్ర ఇబ్బందిలకు గురవుతున్నారు. బ్రౌన్ పేట బలుసులు పేటలో రేషన్ కోసం ప్రజలు గత కొద్దిరోజులు ఎదురు చూస్తున్న వాహనాలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రేషన్ కార్డులతో రేషన్ వాహనం వచ్చే పాయింట్ వద్ద ప్రజలు సరుకుల కోసం వేచి ఉన్నారు. అయితే వాహనాలు రాకపోవడంతో వారు ఇబ్బందులను విలేకరుల వద్ద వెల్లపుచ్చుకున్నారు.చంటి పిల్లలతో ఉన్న తాము రేషన్ షాపుకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది ఎదురవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పురుషులు పనిపాటలకు వెళితే తప్ప కుటుంబం గడవని పరిస్థితుల్లో వృద్ధులు చంటి బిడ్డలతో ఉన్న తాము రేషన్ షాపుకు వెళ్లి గంటల తరబడి వేచి ఉండడంతో పాటు సరుకులను మోసుకొని తీసుకురావడం ఇబ్బందికరంగా ఉందన్నారు. తమ ప్రాంతాల్లో రేషన్ సరుకులు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఒక బలుసుల పేటలో మాత్రమే కాకుండా మూడో వార్డు అంబేద్కర్ కాలనీ, సీతారామ కాలనీ, గణేష్, కాలనీ,కందకం బ్రౌన్ పేట, కుమ్మరి వీధి, శెట్టి బలిజ పేట ప్రాంతంలోనూ ఎండియు వాహనం రాకపోవడం వలన రేషన్ సరుకులు అందడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. బ్రౌన్ పేట కుమ్మరి వీధి ప్రాంతాలకు రేషన్ షాప్ 1 బి కి కేటాయించడం వలన డీలర్ అందుబాటులో ఉండటం లేదని ఇక్కడ ప్రజల ఆరోపిస్తున్నారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు రేషన్ వాహనాలను పంపించి ఇంటింటికి సరుకులు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## భవిత కేంద్రంను పరిశీలించిన ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడప బడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి-2 వి.ఆర్.కె.చౌదరి ఫిజియోథెరపి పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో నిర్వహించు ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఈ క్యాంపు నందు 4 నుంచి 18 సం.ల వయసు గల దివ్యాంగుల పిల్లలకు, మెదడు పక్షవాతం పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపి నిర్వహించబడునని ఎంఇఓ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ డా.వి.అపర్ణ, భవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బిఎన్. రాజు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన ఎస్పీ బిందు మాధవ్‌ను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జనసేన నాయకులు బి ఎన్. రాజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బి.యన్ రాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గల పరిస్థితులు తెలియజేసి దళితులపై జరిగే దాడులను అరికట్టాలని, యువతిపై గంజాయి ప్రభావం ఉంటుందని, అసాంఘిక కార్య కలాపాలపై దృష్టి సారించాలని కోరారనన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కకళ్యాణ్ ఆశయం యువతి బాగుండాలని, వారి సౌలభ్యం కోసం పాటు పడుతున్నారని, వారికి అండగా ఉండి వారితో పాటు ప్రయాణం చెయ్యాలని దృఢమైన సంకల్పంతో ఉన్నామని, అధికారులు కూడా అదే సంకల్పంతో ముందుకు సాగాలని కోరినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములలో అభ్యతరం లేని నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలి



**- కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అనధికారికంగా ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములలో అభ్యతరం లేని నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పీ. ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఇందుకు సంబంధించి నివాస గృహాల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ పథకం 2025 జీవో నెం.30 , రెవిన్యూ (ల్యాండ్.1) శాఖ తేది.29.1.2025 ద్వారా తీసుకుని రావడం జరిగిందన్నారు. తక్షణం ఈ ఉత్తర్వులు జీవో విడుదల తేదీ నుంచి అమలులోకి రావడం జరిగిందని తెలిపారు. 2019 అక్టోబర్ 15 నాటికి ముందు ఉన్న ఇటువంటి నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్న దృష్ట్యా అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కు సంబంధించి కుటుంబం అంటే వాటి వివరణ , ఏ ఏ భూములు అర్హత కిందకు పరిగణన లోకి తీసుకోవడం జరుగుతుంది, బి పీ ఎల్ కుటుంబ వార్షిక ఆదాయం రూరల్ రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు ఉన్న కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ పథకం కింద జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే అర్హత కలిగి ఉంటారని పేర్కొన్నారు. బేసిక్ వాల్యూ చెల్లింపు, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు తమ పరిధిలోని గ్రామ వార్డ్ సచివాలయంలో 31.12.2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తగిన ఆధారాలు, డాక్యూ మెంట్ లతో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి నిర్ధారణ చేసిన తర్వాత అర్హులైన వారికి కేటాయింపులు ఉంటాయని తెలిపారు. అర్హులైన వారి జాబితాను రెవిన్యూ డివిజనల్ స్థాయి కమిటీ ద్వారా పరిశీలించి అర్హత కలిగిన వారికి మాత్రమే ఆమోదం తెలుపుతారన్నారు.

## తిరుమలలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

**- పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగతికి వెలుగులు పంచే దినకరుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా తిరుమలలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై స్వామివారిని దర్శించుకుని సప్త వాహనాలను కనులారా తిరిగించారు. రథసప్తమి వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి. ఇవాళ సప్త వాహనాలపై శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత సూర్యప్రభ వాహనంపై తిరుమాడవీధుల్లో మలయప్ప స్వామిని ఊరేగించారు.ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీటీడీ : అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి సూర్య కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తున్నారు . గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ఉన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు.

## కీచక అధ్యాపకునిపై పోక్సో కేసు నమోదు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ప్రైవేటు కాలేజీ లెక్చరర్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందని కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ అన్నారు. మంగళవారం కొవ్వూరు లోని డీఎస్పీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి దేవకుమార్ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణానికి చెందిన మైనర్ బాలిక రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్నదని ఈ నేపథ్యంలో ఆ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తున్న వేదాల వినయ్ వర్ధన్ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి రెండు రోజులపాటు వివిధ ప్రాంతాల్లో తిప్పి విజయవాడలో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు.బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం, ఎస్సై జగన్ మోహన్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోరింటలో చిన రామాలయం వద్ద ఏకాహం ప్రారంభం

**- 'కవిశేఖర' శ్రీనివాసరావుకు సన్మానం - పాల్గొన్న పలు భజన సంఘాల సభ్యులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి పురస్కరించుకుని ఫిబ్రవరి 4వ తేదిన మంగళవారం చినరామాలయం (శెట్టిబలిజ రామాలయం) వద్ద 11వ వార్షికోత్సవంలో భాగంగా గోరింట శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు, గ్రమ ప్రజల సౌజన్యంతో గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యుల ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఏకాహం నిర్వహించడంలో భాగంగా మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.

దీనిలో భాగంగా ఉదయం 5 గంటలకు పుణ్య దంపతులచే పూజా కార్యక్రమంతో ప్రారంభమై తదుపరి 6 గంటల నుంచి మరుసటి రోజు (బుధవారం) ఉదయం 6 గంటల వరకు నిర్విరామంగా ఏకాహం కొనసాగింది. ఈ ఏకాహంలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఓంశక్తి భజన సమాజం, శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం, వడ్లమూరు శ్రీ వెంకట సాయి విఘ్నేశ్వర మహిళా భజన సమాజం, దివిలి శ్రీరాధాకృష్ణ మహిళా భజన సమాజం, గుడివాడ కేదారేశ్వరి గాయత్రి మహిళా భజన సమాజంల సభ్యులు, హార్మోనిస్టులు మణుగుల శ్రీనివాస్, కుంచె అచ్చారావు, డోలకిస్ట్ పోతిరెడ్డి బుజ్జి, కుంచె రాజు, గ్రామంలోని మహిళా భక్తులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అనం తరం పెద్దాపురం పట్టణానికి చెందిన కవిశేఖర నీలం శ్రీనివాసరావును శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు, పలు భజన సమాజం సభ్యులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి వరపుల సత్యప్రభ రాజా ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.